ప్రకాశం జిల్లా తేదీ:13.10.2022

హైవే ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్ ఐపియస్ గారు

జిల్లాలో జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నియంత్రణపై తీసుకోవాల్సిన ప్రత్యేక చర్యలపై పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ గారు

జిల్లాలో జాతీయ రహదారి పై సంభవిస్తున్న రోడ్డు ప్రమాదాల నియంత్రణకు తీసుకోవాల్సిన ప్రత్యేక చర్యలపై ఒంగోలు సబ్ డివిజన్ లో NH-16 పరిధిలో మద్దిపాడు నుండి సింగరాయకొండ వరకు ఉన్న పోలీస్ స్టేషన్ల అధికారులతో ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ గారు సమావేశం నిర్వహించి పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా దిశానిర్దేశం చేశారు.

ఈ సమావేశంలో ఎస్పీ గారు మాట్లాడుతూ NH-16పై రోడ్డు ప్రమాదాలు నివారించడానికి పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. రహదారులపై తరచూ ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ ప్రాంతాలలో ఏయే రోజుల్లో, ఏయే సమయంలో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయో గుర్తించి ఆ ప్రదేశాల్లో తగు చర్యలు తీసుకోవాలని, ఆయా ప్రాంతాల్లో వాహన దారులను అప్రమత్తం చేస్తూ ప్రత్యేక సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని, ప్రమాదకర మలుపుల్లో గ్రామాల నుండి జాతీయ రహదారికి ప్రవేశించే చోట ప్రమాద సూచికలను తెలిపే బోర్డులు, ఇంటర్వెన్షన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. జంక్షన్ల వద్ద విజిబులిటి, టన్నెల్ చేయడం, చానలైజేషన్ చేయడం వల్ల ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు.

ప్రమాదాలను తగ్గించడానికి డ్రంకన్ డ్రైవ్, హెల్మెట్/సీట్ బెల్ట్ లేకుండా వాహనాల నడిపే వారిపై కఠినంగా వ్యవహరించాలన్నారు. ఓవర్ స్పీడ్ వెళుతున్న వాహనాలను స్పీడ్ గన్లు, రోడ్డు కెమెరాల ద్వారా వాహనాల అతివేగాన్ని అడ్డుకట్టవేయాలని, హైవే మొబైల్ సిబ్బంది వారి వారి లిమిట్స్ లో తరచుగా గస్తీ నిర్వహించేలా మోనిటరింగ్ చేయాలని, హైవే సైడ్ మార్జిన్లపై సైడ్ పార్కింగ్ చెయ్యకుండా చెయ్యాలని, రాంగ్ రూట్ లో వచ్చే వాహనాలను నియంత్రించాలని, నేషనల్ హైవే పై, చుట్టుప్రక్కల దాభాలను నిర్ణీత సమయంలో క్లోజ్ చేసేలాగా చూడాలని, రాత్రివేళ వాహనదారులకు ఫేస్ వాష్ ప్రోగ్రాం క్రమం తప్పకుండా నిర్వహించాలని, రోడ్డు ప్రమాదాలు జరిగిన వెంటనే సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను దగ్గరలో ఉన్న ఆసుపత్రులకు తరలించాలని సూచించారు.

రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి రోడ్లు NHAI అధికారులు, రవాణా శాఖ, పోలీసులు, వైద్య, ఆరోగ్య శాఖాధికారులు సమన్వయంతో పనిచేస్తున్నాయని, జిల్లాలో రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక కొనసాగుతుందని జిల్లా ఎస్పీ గారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ యు.నాగరాజు, ఒంగోలు ట్రాఫిక్ డిఎస్పీ మల్లికార్జునరావు, ***DSB DSP*** బి.మరియాదాసు, ఒంగోలు రూరల్ సిఐ ఆర్. రాంబాబు, సింగరాయకొండ సిఐ రంగనాథ్, తాలూకా సిఐ శ్రీనివాస రెడ్డి, ఎస్సైలు పాల్గొన్నారు.





